# అత్తను చంపిన అల్లుడు

పంట డబ్బుల విషయంలో గొడవే కారణం

బ్రాహ్మణపల్లిలో ఘటన



3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం । 4 । జూలై । 2025    పేజీలు 5



# ఎస్ఐల బదిలీ

## జిల్లాలో పది మందికి స్థానచలనం ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు

కామారెడ్డి ప్రతినిధి జూన్ 3 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లాలో పది మంది ఎస్ఐలను బదిలీలను చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.నవీన్ చంద్ర, ప్రస్తుతము విధులు నిర్వహిస్తున్నది. బిచ్కుంద,వారికి జుక్కల్ పోస్టింగ్ ఇవ్వగా, టి.రాఘవేంద్ర కామారెడ్డి రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వారిని నసురుల్లాబాదుకు బదిలీ చేశారు.ఏ అరుణ్ కుమార్ ఎల్లారెడ్డి ఎస్సైగా ఉండగా, ప్రస్తుతం పెద్ద కొడంగల్ ఎస్ఐగా బాధ్యతలు అప్పగించారు,టి. లావణ్య నసురుల్లాబాద్ ఎస్సైగా పనిచేస్తుండగా,వారికి రామారెడ్డి ఎస్ఐగా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఎస్. రాజారామ్ రామారెడ్డి ఎస్సైగా పనిచేస్తుండగా, కామారెడ్డి టౌన్ ఎస్సైగా బాధ్యతలు అప్పగించారు.పుష్ప రాజ్ రాజంపేట ఎస్ఐ గా విధులు నిర్వహిస్తుండగా,సదాశివ నగర్ ఎస్సైగా బాధ్యతలు అప్పగించారు,బి.రంజిత్ సదాశివ నగర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తుండగా,వారిని దేవునిపల్లి ఎస్సైగా పోస్టింగ్ ఇచ్చారు. భువనేశ్వర్ జుక్కల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తుండగా దేవునిపల్లి ఎస్సై -2 గా నియమించారు,జి. రాజు దేవునిపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తుండగా కామారెడ్డికి వి ఆర్ గా అటాచ్ చేశారు. మహేందర్ పెద్ద కొడంగల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తుండగా కామారెడ్డికి వి ఆర్ అటాచ్ చేస్తూ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. వారి వారి విధుల్లో చేరాలని ఆదేశించారు.

## కల్లుకు బానిసయ్యావంటూ తల్లిదండ్రుల మందలింపు

## గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

3



నాగిరెడ్డిపేట్, జులై03(ప్రజాజ్యోతి): కల్లుకు బానిసయ్యావంటూ తల్లిదండ్రులు మందలించడంతో కుమారుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూరు గ్రామంలో చోటు చేసుకుంది.

# నేటి సభను విజయవంతం చేయండి

## రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి జూలై 3 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే సభను విజయవంతం చేయాలని రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సభ కు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు కు వెళ్తున్న తరుణంలో రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా, ఈ మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో మోడీ చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తూ కేంద్రం మెడలు వచ్చి బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42% శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసి ఆలోచన మేరకు నేడు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఆర్మీ సిపాయికి సన్మానం

**బిబిపేట మండల్ ప్రజా జ్యోతి జూలై 3 :**బీబీపేట పేట మండల కేంద్రంలో ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ లో భాగంగా సైనికుల వాహనాన్ని ప్రదర్శించడం జరిగింది. అనంతరం ఆర్మీ జవాన్ ఏనుగండ్ల రాజు ను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ సెక్రటరీ రమేష్ బాబు కరోబార్ సిద్ధ రాములు మరియు యువకులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ లక్ష్యం 44 వేల మొక్కలు నాటడం

**బేబీ పేట మండలం ప్రజా జ్యోతి జూలై 3**

బిబీపేట మండల కేంద్రంలో వన మహోత్సవం భాగంగా 2025 సంవత్సరానికి గాను 44 వేల మొక్కలు నటడం జరుగుతుంది 22 వేల మొక్కలు ప్రతి ఇంటికి ఆరు మొక్కలు చొప్పున ఐకెపి ద్వారా వివో అధ్యక్షుల ద్వారా ఇవ్వబడును అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్కూళ్లలో గ్రామంలో ఉన్న ఇరువైపులా రోడ్లకు ఇంటర్నల్ రోడ్లకు కమ్యూనిటీ బండ్ ఉపాధి హామీ ద్వారా మొక్కలు ఇవ్వబడును దీనిలో భాగంగా మండలంలో రెండు విఐపి సైట్లను గుర్తించడం జరిగింది బి పెట్ లో పోలీస్ స్టేషన్ దగ్గర 400 మొక్కలు ఉప్పరపల్లి సబ్ స్టేషన్ నందు 400 మొక్కలు విఐపి ప్లాంటేషన్ చేయబడును ఇట్టి వన మహోత్సవం అందరు పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి సిబ్బంది, అందరు మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు సహకారం అందించి విజయవంతం చేయగలరు.



# పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలి

## డిడబ్ల్యు.ఓ. ప్రమీలా



**రాజంపేట జూలై 3 (ప్రజా జ్యోతి) :** రాజంపేట మండలంలోని బస్వన్నపల్లి గ్రామంలో 1 నంబర్ అంగన్వాడి అప్‌గ్రేడ్ సెంటర్‌ను డివలప్‌మెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ (డిడబ్ల్యు.ఓ.) ప్రమీలా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు మెనూ ప్రకారం వంటలు చేసి పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. ఆహార సరఫరాలో నిర్లక్ష్యం జరిగితే సంబంధితవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణీ స్త్రీల రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. అలాగే ప్రీ-స్కూల్ పిల్లలకు అభినయ గీతాలు, రకాల ఆటల ద్వారా విద్యాబోధన జరగడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం గ్రామస్తులు ముందుకు వచ్చి ఆటవస్తువులు, ఉపకరణాలను విరాళంగా అందిస్తే మరింత మేలంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే విరాళాలు అందించిన దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రుషిష్మ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎస్ఐ అబ్దుల్ కరీం అనారోగ్యంతో మృతి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 03.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మిస్రిగల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఖాదర్ తండ్రి రిటైర్డ్ ఎస్.ఐ. అబ్దుల్ కరీం అనారోగ్యం కారణంగా గురువారం ఉదయం కన్నుమూశారు. అబ్దుల్ ఖాదర్ ఇంటికి వెళ్లి పరామర్శించిన ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఈకార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖాలేఖ్, మాజీ ఎంపిపి ఎజాస్, అలీబిన్ అబ్దుల్లా, యండి. దావూద్, వహబ్, షోయేబ్, ఇలియాస్,గౌస్ తదితరులు పాల్గొన్నారు





## ప్రారంభమైన హై వే పనులు


**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 03.** నర్సాపూర్ - బాసర హై వే పనుల్లో భాగంగా బాన్సువాడ మున్సిపల్ పరిధి లోని పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద హై వే అధికారులు పనులు ప్రారంభించారు. తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్ ఈ పనులను పరిశీలించారు. స్తానిక శాసన సభ్యుడు, పోచారం శ్రీనివాసరెడ్డి సూచన మేరకు పట్టణం లో నిర్మించే డ్రైనేజ్ కం ఫుట్ పాత్ నమూనాను నిర్మించాలని హై వే అధికారులకు సూచించడం తో గురువారం పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంప్లెక్స్ ముందు డ్రైనేజ్ పూడిక తీసి అడుగు ఎత్తు పెంచాలని,త్వరిత గతిన ఫుట్ పాత్ ను నిర్మించి వాడకం లోకి తేవాలని ప్రజాప్రతినిధులు,నాయకులు హై వే అధికారులను కోరారు.స్తానిక ప్రజలు డ్రైనేజీ ల పై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు.పట్టణం లోని ప్రధాన రహదారి కి ఇరువైపుల నూతన ఫుట్ పాత్ లను నిర్మించేల చూడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ఎజాజ్, ఖలేక్, హై వే ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## ఆపాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేదు..!

### ఎంఈఓ రాజులు



ఎల్లారెడ్డి జూలై 3 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఎల్లారెడ్డి ఎంఈఓ రాజులు గురువారం విలేకరులతో తెలిపారు. దేవునిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 8 మంది విద్యార్థులు చదువుతు న్నారు. అందులోనే మరో పక్క అంగన్వాడి కేంద్రంలో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. గ్రామంలో రెండు పాఠశాల భవనాలు ఉన్నాయని, అందులో ఒక భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ మరొక భవనం బాగానే ఉందాని. శిథిలావస్థకు చేరిన భవనంలో ఎటువంటి ఉపయోగించడం లేదని అన్నారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరు కూడా అందువలన చెందవలసిన అవసరం లేదని శిథిలావస్థలో ఉన్న భవనాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరమ్మతులు చేస్తామని అన్నారు.

## నూతన గ్రామ సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు

**నాగిరెడ్డిపేట్,జులై3(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పాలక వర్గ సభ్యులకు గురువారం శిక్షణ సదస్సును మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించినట్లు ఏపీఎం జగదీష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ సంఘాల నుండి వచ్చిన అధ్యక్షురాలు కార్యదర్శి,కోశాధికారిలకు కరీంనగర్ నుండి వచ్చిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు,సంగీత,పుష్పలత శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణలో గ్రామ సంఘం పాలక వర్గ సభ్యుల విధులు బాధ్యతలు,గ్రామ సంఘం ఆఫీసు నిర్వహణ,సమావేశాల ప్రాధాన్యత, కట్టుబాట్లు,పుస్తకాల నిర్వహణ మరియు మొబైల్ యాప్ లో డేటా ఎంట్రీ గురించి శిక్షణ ఇచ్చారు.మిగిలిన 16 గ్రామ సంఘాల పాలక వర్గ సభ్యుల కు నేడు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏపీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంత,కోశాధికారి మున్నెమ్మ .ఏపీఎం జగదీష్,అకౌంటెంట్ రాజు పాల్గొన్నారు.







## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి

**నాగిరెడ్డిపేట్,జులై3(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్పూర్ గ్రామ పంచాయతీని రికార్ధులను గురువారం ఎంపీడీఓ ప్రభాకర్ చారీ పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ,ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఇండ్లను నిబంధనలకు లోబడి నిర్మించుకోవాలని,నిర్మించుకున్న వాటికి వేని వెంటనే బిల్లులు చెల్లించబడుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా నిర్మించుకోవాలని గ్రామస్థులకు సూచించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ,ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.



## చిన్నారుల ఎత్తు, బరువు ఆన్లైన్లో నమోదు

### అంగన్వాడి టీచర్ స్వరూప

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 03** పెద్ద కొడపగల్ మండలంలోని వడ్లం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఎత్తు, బరువు కొలతలు నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేసినట్టు అంగన్వాడీ టీచర్ స్వరూప తెలిపారు.పోషకాహారంతో బాధపడే చిన్నారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. భావిపౌరులుగా ఎదగాల్సిన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది అన్నారు. వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా పోషకాహారాన్ని అందజేస్తామని అన్నారు.. అంగన్వాడి పిల్లల కొలతలు, పిల్లల పెరుగుదలను అంచనా వేయడానికి ఎత్తు, బరువు, శరీర కొలతలను నమోదు చేశారు.ఈ కొలతలు పిల్లల ఆరోగ్యాన్ని ఎదుగుదలను పర్యవేక్షించడానికి సహాయపడతాయి,ఏదైనా పోషకాహార లోపం లేదా ఆరోగ్య సమస్యలనుగుర్తించడంలో సహాయపడతాయి.అంగన్వాడికేంద్రాలలో,పిల్లల ఎదుగుదలను నిర్ధారించడానికి ప్రతి నెలలో వారి ఎత్తు, బరువు కొలుస్తారు.ఈ సమాచారం వారి ఆరోగ్య సమాచార కార్డులో నమోదు చేయబడుతుంది.తల్లిదండ్రులకు అందజేయబడుతుంది. సాధారణంగా, ప్రతి నెల 1 నుండి 5వ తేదీ లోపు పిల్లల బరువు మరియు ఎత్తు కొలతలు తీసుకుంటామని తెలిపారు.

# అత్తను చంపిన అల్లుడు

### పంట డబ్బుల విషయంలో గొడవే కారణం

### బ్రాహ్మణపల్లిలో ఘటన



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 03** పండించిన పంట డబ్బుల విషయంలో తలెత్తిన చిన్న పాటి గొడవ హత్యకు దారితీసింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జిన్నా లక్ష్మీ (43) ఆమె అల్లుడు భాగరాజుకు పండించిన జొన్న పంటకు వచ్చిన డబ్బుల విషయంలో గురువారము ఉదయం గొడవ జరిగిందని తెలిపారు. గ్రామస్తులు సద్ది చెప్పడంతో వెళ్లిపోయిన భాగరాజు తిరిగి మధ్యాహ్నం గ్రామంలో గల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో అత్త అయిన జిన్నా లక్ష్మీపై పదునైన ఆయుధాలతో దాడి చేసి హత్య చేశాడని పేర్కొన్నారు. సంఘటనను గమనించిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకునే లోపే ఆమె మృతి చెందడంతో పోలీసులకు సమాచారం ఇచ్చామని అన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. సంఘటన తెలుసుకున్న బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. నిందితున్ని త్వరలో పట్టుకొని చట్టరీత్యా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తామన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ రాజేష్, ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## కాలభైరవ స్వామిని దర్శించుకున్న జడ్జి

**రామారెడ్డి జూన్ 3 ( ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం లో జూనియర్ జడ్జి కూకట్పల్లి గురువారం స్వామివారిని దర్శించుకుని అభిషేక కార్యక్రమం మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది పూజారి భక్తులు కార్యనిర్వణాధికారి, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, భరత్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలతో చెలగాటమాడుతున్న అంబులెన్స్ డ్రైవర్స్

### పట్టించుకోని పోలీస్ శాఖ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 03.** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణంలో ప్రైవేట్అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వాళ్లకు వచ్చే 50% కమిషన్ కోసం పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అంబులెన్స్ యాజమాన్యం అండ్ డ్రైవర్స్ ఈ గొడవలు ఎన్నో రోజుల నుండి జరుగుతున్న పట్టించుకోని పోలీస్ శాఖ మరియు ప్రభుత్వ ఆస్పిటల్ అధికారులు మరి ఇలా జరుగుతే ప్రాణాలకి ముప్పు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరి ఇకనైనా పోలీస్ శాఖ వారు పట్టించుకోని హాస్పిటల్ సూపర్డెంట్ తో మాట్లాడి వాళ్లకు న్యాయం జరగాలని ఈ సమస్యను అరికట్టాలని బాన్సువాడ ప్రజలు కోరుతున్నారు.

## కల్లుకు బానిసయ్యావంటూ తల్లిదండ్రుల మందలింపు

### గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్, జులై03(ప్రజాజ్యోతి):** కల్లుకు బానిసయ్యావంటూ తల్లిదండ్రులు మందలించడంతో కుమారుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూరు గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఎచ్ఓ మనోహర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన బైండ్ల నర్సింహులు దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు అనిల్ కుమార్ కల్లు కు బానిసయ్యాడు. ఈ క్రమంలో అతడిని తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపం చెందిన అనిల్.. బుధవారం గడ్డి మందు తాగాడు. ఇదే విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపాడు. వెంటనే వారు చికిత్స నిమిత్తం సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనిల్ అన్న నాగార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ఓ మనోహర్ తెలిపారు.



## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 03** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర రోడ్లు %౭% భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో గురువారం భేటీ అయ్యారు.జుక్కల్ నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి గురించి మంత్రికి వివరించి గ్రామాలకు కొత్త రహదారుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా..మంత్రి తక్షణమే స్పందించి 32.20 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే గాక, పనుల ప్రారంభోత్సవానికి మంత్రి ఈ నెల 7 వ తేదీన నియోజకవర్గానికి వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు..ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ప్రజల పక్షాన మంత్రికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృతజ్ఞతలు తెలియజేశారు.





## “బుద్ధునితో నా ప్రయాణం” పోస్టర్ ఆవిష్కరణ

**ఆర్మూర్, జులై 3 (ప్రజాజ్యోతి)** ప్రపంచానికి మానవీయ విలువల్ని అందించిన తథాగత్ బుద్ధుడి నాటక ప్రదర్శన శనివారం సాయంత్రం 6:30గంటలకు పెర్కిట్ లోని ఎం.ఆర్ గార్డెన్లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే “బుద్ధునితో నా ప్రయాణం” అనే అద్భుతమైన నాటక ప్రదర్శన యశోబుద్ధ ఫౌండేషన్, మాల మహానాడు సంయుక్త ఆధ్వర్యంలో జరుగును. అట్టి విషయం మాల మహానాడు ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు మాదరి రాజన్న, ప్రధాన కార్యదర్శి ముగా ప్రభాకర్,పింజ పెద్ద బోజన్న, కోటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఆర్మూర్ అంబేద్కర్ చౌరాస్తా వద్ద నాటిక పోస్టర్ ఆవిష్కరించారు. ఐతే నాటకంలో బుద్ధుడు బోధించిన శాంతి సందేశం, ప్రజ్ఞ, శీల, కరుణ, సామ్రాట్ అశోకుడు హింసను విడనాడి బౌద్ధాన్ని స్వీకరించి విశ్వవ్యాప్తం చేసిన విధానం ప్రదర్శింపబడును. 2500ఏండ్ల తర్వాత విశ్వజ్ఞాని డాక్టర్ అంబేద్కర్ బౌద్ధ ధర్మానికి పునర్జీవనం పోసిన విధానాన్ని అకాడమీ 30మంది కళాకారులతో, మంచి లైటింగ్, అద్భుతమైన సంగీతంతో ప్రదర్శించ నున్నారు. ఆర్మూర్ పరిసర ప్రజలందరు సమయానికి వచ్చి తిలకించగలరని, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని, నాటికను జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఇందులో తాళ్ల రాజయ్య, తెడ్డు నర్సయ్య, అంగరి ప్రదీప్, అగ్గు క్రాంతి, కృపాల్, పింజ అశోక్, అర్చన గంగన్న, పొద్దు రిపోర్టర్ ఎం.డి రహీం, సాయిరాం, అంబులెన్స్ రాజు, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లు ప్రవర్తన మార్చుకోవాలి

### భీమ్ గల్ ఎస్సై కె.సందీప్

**భీమ్ గల్ జులై 3 ప్రజాజ్యోతి** రౌడీ షీటర్లు వారి ప్రవర్తన మార్చుకోవాలని చట్ట వ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడవద్దని భీమ్ గల్ ఎస్సై కె.సందీప్ సూచించారు. గురువారం భీమ్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు.రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఎస్సై చెప్పారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటి నుండి రౌడీ షీటర్లు ఎలాంటి విషయాల్లో ఎక్కడ తలదూర్చవద్దని గొడవలకు వెళ్ళవద్దని.విధిగా పోలీస్ స్టేషన్ కి పిలవగానే హాజరు కావాలని వారిని ఎస్సై హెచ్చరించారు.

# వర్షాకాలం పాములతో జరభద్రం...!



### నాటు వైద్యాన్ని నమ్ముకోవద్దు అందుబాటులో మందులు

**ఎల్లారెడ్డి జూలై -3 (ప్రజా జ్యోతి )** వర్షాకాలం ప్రారంభమైంది వర్షాలు కురుస్తుండంతో రైతులు పొలం పనుల్లో బిజీ అయ్యారు. మరోవైపు ఇది పాములకు అనువైన కాలం.. జూలై, ఆగస్టు నెలలో పాములు తమ ఆవాసాలను విడిచి బయటకు వస్తుంటాయి. ఈ క్రమంలో పొలం పనులకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. వర్షాకాలంలో పాముల బెడద అధికంగా ఉంటుంది. కానీ భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదు. చల్లదనానికి పాములు వాటి ఆవాసాల నుంచి బయటకు వస్తాయి. రాత్రి వేళల్లో నివాస ప్రాంతాల్లో సంచరిస్తూ ఇండ్లలోకి ప్రవేశిస్తాయి. వానాకాలం పంట సీజన్లో సాగు సిద్ధమవుతున్న సమయంలో పాములు బయటకు రావడంతో రైతులు వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతి ఏటా పాము కాటుకు గురై ఎంతోమంది మృతి చెందుతున్నారు. కట్లపాము పాటిసిన క్షణాల్లో విషం రక్తంలోకి ప్రవేశించి మృతి చెంది అవకాశం ఉంటుంది. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఆందోళనకు గురికాకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలి. నాగుపాము కాటేసిన 15 నిమిషాల్లో విషం ఎక్కుతుంది. రక్తపింజర కాటేసిన రెండు గంటల తర్వాత విషం ఎక్కుతుంది. జెర్రిపోతు సిరుకట్ల పాము కాటేసిన విషయం ఉండదు. అయితే కాటేసిన చోట





చికిత్స చేయడానికి ఆసుపత్రులకు తీసుకెళ్లాలి. పాములు ఎన్నో రకాలు ఉంటాయి. ఏ పాము కాటే వేస్తే ఆందోళనకు గురికాకుండా కాటేసిన దగ్గర కట్టుకట్టి ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

#### మంత్రగాళ్లను ఆశ్రయించొద్దు

గ్రామీణ ప్రాంతాల్లో మూడో నమ్మకాలు ఎక్కువగా వైద్యులను సంప్రదించకుండా మంత్రగాలను ఆశ్రయిస్తుంటారు. పాము కాటుకు వైద్యం ఉంది. పాము కాటుకు గురైన వారు మంత్రకాలను ఆశ్రయించవద్దు. ఆశ్రయిస్తే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. పాము కాటుకు గురైనప్పుడు అందులోనపు గురి కావొద్దు. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. ప్రాథమిక చర్యగా కాటు వేసి ప్రదేశంపై భాగంలో కట్టు కట్టాలి ఆ వెంటనే చికిత్స కోసం వెళ్లాలి.

#### పాముకాటు లక్షణాలు

వ్యక్తిని విషపూరితమైన పాము పాటిస్తే శరీరమంతా నీలం రంగుగా మారడం రక్తపోటు తక్కువగా ఉంటే స్పృహ కోల్పోతారు. కరిచిన చోట నొప్పి వాపు ఉంటుంది. కొందరిలో దద్దుర్లు కనిపిస్తాయి. నోటి నుంచి నురగ వస్తుంటుంది. అయస్సపడి చెమటలు పట్టి ఉంటే సాధన స్థాయి కంటే రెట్టింపు స్థాయిలో గుండె కొట్టుకుంటుంది. ఈ క్షణాల్లో ఉన్నప్పుడు తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్తే ఎటువంటి ప్రాణహాని ఉండదని వైద్యులు చెబుతున్నారు. రాము కాటుకు గురైన వారిని 99 శాతం బతికించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

#### మందులు అందుబాటులో ఉన్నాయి

**ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్,**

పాము కాటుకు సంబంధించిన యాంటీ స్నేక్ వినం ఇంజక్షన్లను అందుబాటులో ఉన్నాయి. సిహెచ్ సీలో సిబ్బందిని అప్రమత్తం చేశాం. వర్షాకాలం కావడంతో పాములు సంచరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రైతులు కూలీలు వ్యవసాయ పనుల చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. పాము కాటుకు గురైన వ్యక్తులను నేరుగా ఆసుపత్రులకు తరలించాలి. మూఢనమ్మకాలు నమ్మి సమయం వృధా చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు.

# అల్లూరిని స్మరించుకోవడం తప్పనిసరి

గుమ్మడి లక్ష్మీనారాయణ,సామాజిక రచయిత




## జులై 04 అల్లూరి 128వ జయంతి..!

రామారెడ్డి జూలై 03 (ప్రజా జ్యోతి) 'ఆజాదీ కా అమృతోత్సవం' ద్వారా స్వాతంత్ర్య సమరయోధులను సంస్మరించుకునే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం నిర్వహించింది.అల్లూరి సీతారామరాజు 125 వ జయంతుత్సవాలను, పలు కార్యక్రమాలను కూడా భీమవరం, మోగల్లు, లంబసింగి ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. 75 ఏళ్ల తరువాత మరుగున పడిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవడం మహద్భాగ్యం. ఈ సందర్భంలో మన్నెం వీరుడు అల్లూరి బ్రిటీష్ వారిని ఎదిరించిన తీరు, ఆయన మన్యం పోరాట స్ఫూర్తిని గుర్తించి ఆదివాసీ ప్రాంతాలలో వారికే స్వయంపాలన కల్పించడం చిరకాలమైన వారి న్యాయమైన డిమాండ్. అల్లూరి పోరాటం ప్రారంభించి ఆగష్టు 22 నాటికి వందేళ్ళు నిండిన సందర్భంలో అల్లూరిని స్మరించుకోవడం అనివార్యం.

**భారత దేశ స్వాతంత్ర్యం కోసం...!**

ప్రాణాన్ని తృణప్రాయంగా భావించి, తెల్లదొరల పెత్తనంపై విప్లవ శంఖం పూరించి, ఉద్యను పోరులోనే అసువులు బాసిన అమర వీరుల్లో అల్లూరి సీతారామరాజు పిన్నవయస్కుడు. ప్రత్యేకించి మన్యం ప్రాంతంలోని ఆదివాసీల మనుగడ కోసం.


విశాఖ గెజిట్
ప్రభుత్వ ప్రకటన
20-4-1923
అల్లూరి సీతారామరాజుని పట్టి ఇచ్చినవారికి
రూ.10,000/-
బహూకరింపబడును
ఇట్లు
సం/ T.G రూథర్‌ఫర్డ్ M.A.C.I.E. I.C

వారి స్వయం పాలన కోసం ఆదివాసీల సారథ్యంలో బ్రిటీష్ పాలకులను ఎదిరించిన మన్యం వీరుడు అల్లూరి, ఆయన 1922 - 1924 మధ్యకాలంలో సాగించిన సమరమే మన్యం పోరాటం'గా స్థిరపడింది. స్వరాజ్య సమరంలో గిరిజనోద్యమాలకు చరిత్ర సుస్థిరమైనది, అవి ఆసేతుహిమాచల పర్యంతం జరిగాయి. గోండ్వానా ప్రాంతంలో రాంజీ గోండు పోరాటం (1850- 60), మహారాష్ట్రలో బిర్సాముండా ఉద్యమం (1894 % 1900). ఆంధ్రప్రదేశ్ లో దారబంధాల సంద్రయ్య పితూరీ. (1870 - 1880) మచ్చుకు కొన్ని ఉద్యమాలు అల్లూరి పోరాటం కంటే ముందే జరిగాయి. మన రాష్ట్రంలో అల్లూరి మన్యం పితూరిని తొలి చరిత్రాత్మక మైనదిగా పేర్కొంటున్నారు.

**సీతారామరాజు అసలు పేరు...!**

అల్లూరి శ్రీరామరాజు. ఆయన 1897, జులై 4న విశాఖ. జిల్లాలోని పద్మనాభ మండలం పొంద్రంగి గ్రామంలో అమ్మమ్మ ఇంట వెంకట రామరాజు, సూర్య నారాయణమ్మ దంపతులకు జన్మించాడు. శ్రీ రామరాజు బాల్యమంతా పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో గడిచింది. 1902లో వెంకట రామరాజు కుటుంబం మొదట రాజమహేంద్రవరం, తండ్రి మరణానంతరం నరసాపురానికి మారింది, అల్లూరి విద్యాభ్యాసం కాకినాడ తుని, రాజమండ్రి, విశాఖ పట్నంలో సాగినా విప్లవభావాలకు ప్రభావితుడైన సీతారామ రాజు ఆంగ్ల విద్యపై ఆసక్తి చూపక విలువిద్య, గుర్రపు స్వారీ, హస్త సాముద్రికం, యోగా వంటి విద్యల్లో నైపుణ్యం సాధించాడు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలతో ప్రభావితుడైన అల్లూరి 17 ఏళ్ల చిన్న వయసులోనే పశ్చిమ బెంగాల్ సందర్శించాడు.



ఆ రోజుల్లో బెంగాల్ పంజాబ్ ప్రాంతాలు జాతీయ విప్లవకారులకు నిలయాలుగా విలసిల్లాయి. శ్రీ రామరాజులో స్వాతంత్రేచ్ఛతో పాటు ఆధ్యాత్మిక భావాలు వికసించాయి. కృష్ణదేవి పేటలోని నీలకంఠేశ్వర మందిరంలో ఉంటూ ఆ పరిసరాల్లో ఉంటున్న భగత, కొండదొర, కోయ గిరిజనులతో చెలిమి చేశాడు. అల్లూరి సేవా గుణం, ప్రవర్తనకు ముగ్ధులైన ఆదివాసులు ఆయన మాటను కిలాశాసనంగా భావించారు. ఆ అభిమతంతోనే ఆదివాసులకున్న మూఢ నమ్మకాలను, దుర్గుణాలను పోగొట్టి ఉద్యమ స్ఫూర్తిని రగిలించాడు. అల్లూరి పేరు విషయంలో ఒక వాదన ఉంది. ఉద్యమ బాటలో ప్రేమ అడ్డురాకూడదని అల్లూరి. తనను ప్రేమించిన సీతను వివాహం చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉంటూనే, పేరులో శ్రీ ' బదులుగా 'సీతా' రామరాజుగా మార్చుకున్నట్లు చెబుతున్నారు. బ్రిటీష్ పాలక ప్రతినిధులు. తాబేదార్లు ఆదివాసుల క్రమ శక్తిని దోచుకుంటున్న తరుణంలో అల్లూరి ఆదివాసీల్లో నవ చైతన్యం నింపి, తెల్లదొరలపై తిరుగుబాటు పంథాను నూరిపోశాడు. మన్యం పోరాటం ద్వారా స్వాతంత్ర్య సమరానికి అనువైన సంప్రదాయ ఆయుధాలకు పదును పెట్టాడు. రంపచోడవరం, కృష్ణదేవిపేట, తుని అన్నవరం ప్రాంతాల్లోని కొండ జాతి గిరిజన భాధితులందరూ రామరాజు నాయకత్వాన్ని బలపరిచారు. అల్లూరి పోరాటానికి దన్నుగా ఆదివాసీ ప్రజల నుంచి గంటందొర, మల్లుదొర అగ్గిరాజు, సింగన్న పదాలు, వంటి ఆదివాసీ వీరులు ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి నడిపించారు. తెల్లదొరల చెర నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి గాంధీ చేపట్టిన అహింసా విధానాన్ని అల్లూరి మొదట సమర్ధించిగా తరువాతి కాలంలో విప్లవం వైపు మొగ్గ చూపాడు.

**'స్వరాజ్యం నా జన్మహక్కు'..!**

అని.తిలక్ నినదిస్తే' విప్లవమే నా జన్మహక్కు' అంటూ అల్లూరి గర్జిస్తూ వలస పాలకుల గుండెల్లో విప్లవాన్ని రగిలించాడు. మన్యం ప్రాంతంలోని ఆదివాసులపై వలస పాలకులు సాగిస్తున్న దురాగతాలు అల్లూరిని తీవ్రంగా కలచి వేశాయి. ఆదివాసుల్లో విప్లవ చైతన్యాన్ని నింపి ఆదివాసీ ప్రజల సహకారంతోనే అల్లూరి తన మన్యసీమ పోరాటం విశాఖ మన్యం నుండి ఆరంభించారు. బ్రిటీష్ ముష్కరులు అల్లూరని బందిపోటుగా చిత్రించి ప్రచారం చేయడంతో 1922 ఆగష్టు 22 నుండి ఆదివాసీల నాయకుల సహకారంతో ప్రత్యక్ష పోరుకు సిద్ధపడక తప్పలేదు.

బహిరంగంగా ప్రకటించి మరీ పోలీసు రాణాలపై దాడులు సాగించి ఆయుధాలు పట్టుకెళ్లడం వంటివి చేస్తూ బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. మన్యం పోరాటంలో తొలి రోజున, 300 మంది గిరిజనులతో కలిసి చింతపల్లి పోలీస్ ఠాణాపై దాడి చేసి ఆయుధాలు పట్టుకెళ్లారు. ఆగస్టు 23న కృష్ణదేవి పేట 26న రాజవొమ్మంగి (తూ.గో), అక్టోబర్ 15వ అడ్డతీగల అక్టోబర్ 19న రంపచోడవరం పోలీస్ రాణాల పై వరుసగా దాడులు జరపడం ప్రకంపనలు సృష్టించింది. 1923, ఏప్రిల్ 17న అన్నవరం, మే 31న కొయ్యూరు రాణాలపై దాడుల అనంతరం మన్యం పోరాటాన్ని తీవ్రమైనదిగా పరిగణించిన పాలకులు మలబార్ పోలీసులతో పాటు అస్సాం రైఫిల్స్ ను రంగంలోకి దించారు. పోలీసు బలగాల సంఖ్య పెరగడంతో మన్యం పోరాట బలం కాస్త సన్నగిల్లింది. కొయ్యూరు సమీపంలోని నడింపల్లె వద్ద అల్లూరికి కుడిభుజంగా భావించే మల్లుదొరను బంధించిన పోలీసులు, అల్లూరిని పట్టిచ్చిన వారికి బహుమతినిస్తామని ప్రకటించారు.



**1924లో గుంటూరు...!**

కలెక్టర్ గా వచ్చిన రూథర్ ఫర్డ్ ను ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక దమిషనర్ గా ప్రభుత్వం నియమించింది. అల్లూరిని పట్టివ్వాలంటూ రూథర్ ఫర్డ్ కొండమీద, కొండ కిందున్న మన్యం ప్రజలపై దమన కాండ సాగించాడు. అల్లూరి ఈ ఉద్యమం వల్ల మన్యం గిరిజనులకు ఇబ్బంది కలగడం పట్ల ఓసారి మదన పడ్డాడు. 1924, మే 7న సూర్యోదయ వేళ అల్లూరిని అరెస్టు చేసి, మంప సమీపంలోని రాజేంద్ర పాలెం పుంత దారిలో చెట్టుకు కట్టేసి, మేజర్ గూడాల్ దారుణంగా కాల్చి దంపాడు. రామరాజు 26 ఏళ్ల వయసులోనే వీర మరణం పొందాడు. ఇలా రామరాజు తెల్లదొరల గుండెల్లో సింహ స్వప్నంగా మిగిలాడు. అగ్గిరాజుగా పేరొందిన వేగిరాజు సత్య నారాయణరాజు అండమాన్ జైలులో మరణించాడు. స్వాతంత్ర్యానంతరం సత్యనారాయణ రాజు తరం జైలు నుండి విడుదలైన మల్లుదొర 1952లో జరిగిన తొలి భారత ఎన్నికల్లో విశాఖ పట్నం పార్లమెంటు సభ్యునిగా గెలుపొందారు. మన్యం పోరాటం ఇరవై నెలల వీరోచిత పోరాటమే అయినా అల్లూరి ఉద్యమ స్ఫూర్తి మన్నెం గుండెల్లో చెరగని ముద్ర వేసింది. అతి చిన్నవయసులో దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అల్లూరి త్యాగాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించక పోవడం విచారకరం. కేంద్ర మోడీ ప్రభుత్వం 'అజాదీ కా అమృత్ మహోత్సవ్ ' లో భాగంగా అల్లూరి దేశభక్తిని గుర్తించి జయంతుత్సవాలను నిర్వహించడం గర్వించదగ్గ విషయం. అలాగే మన్యం పోరాటాలకు సరైన గుర్తింపునిస్తూ గిరిజన ప్రాంతాలలో ఆదివాసీల పరిపాలనను సమర్ధించే పెసా వంటి చట్టాలను, పోడు భూముల రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి.